

సీసీ రోడ్డు పనులు నిర్వహిస్తున్న సిబ్బంది

రోడ్డు పనులు తిరిగి ప్రారంభం

బంజారాహిల్స్, జూలై 14(ఆంధ్రజ్యోతి): ఆగిన సీసీ రోడ్డు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ఎల్లారెడ్డిగూడ జలమండలి కార్యాలయం చౌరస్తా నుంచి అమీర్‌పేట వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం రూ.39 లక్షలు మంజూరయ్యాయి. కొద్దిపాటి రోడ్డు వేసి మిగతాది పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేశాడు. ఈ విషయమై జూలై 3న 'ఆంధ్రజ్యోతి'లో ఆగిన రోడ్డు పనులు పేరిట ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. రోడ్డు పనులు సోమవారం తిరిగి ప్రారంభించారు.

నేడు శాకాంబరీ దేవిగా బల్కంపేట ఎల్లమ్మ



బల్కంపేట ఎల్లమ్మ మూల విరాట్

అమీర్‌పేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం రెండో మంగళవారాన్ని పురస్కరించుకుని బల్కంపేట ఎల్లమ్మ తల్లి శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమివనున్నారు. దాతలు అందజేసిన సుమారు 2 టన్నుల వివిధ రకాల కూరగాయాలను ఆలయ ప్రాంగాణం, గర్భగుడి, అమ్మవారి మూలవిరాట్‌లకు అలంకరించారు. పచ్చని ఆకు కూరలు, కూరగాయలతో అలంకృతురాలైన అమ్మవారు శాకాంబరీ దేవిగా వెలిగిపోతున్నారు. నేడు అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో ఆలయ అధికారులు సకల ఏర్పాట్లు చేశారు.



నిమ్స్‌లో సర్జరీ చేయించుకున్న యువకుడితో వైద్యులు

నిమ్స్‌లో యువకుడికి అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఊపిరితిత్తుల ధమనిలో రక్తం గడ్డకట్టి అధిక రక్తపోటుకు దారితీసిన ఓ యువకుడికి నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యులు అరుదైన సర్జరీ నిర్వహించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి రక్షించారు. సిద్దిపేట జిల్లా కోహెడ్ మండలంలోని కాచాపూర్ గ్రామనికి చెందిన రాచకొండ శివప్రసాద్‌రావు 30 దీర్ఘకాలిక థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), తీవ్రమైన ట్రైక్రస్పిడ్ రెగర్జిటేషన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నెల 2న అతనికి నిమ్స్‌లో సంక్లిష్ట పల్మనరీ ఎండార్టెరెక్టమీ, ట్రైక్రస్పిడ్ వాల్వ్ మరమ్మతును కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేష్ నేతృత్వంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య సత్య గోపాల్ విజయవంతంగా చేశారు. రోగి పూర్తిగా కొలుకున్నాడని, మంగళవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వివరించారు. ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్సలను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా నిర్వహించామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు.

గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచండి: ఆర్.కృష్ణయ్య

కార్వాన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు పలువురు గురుకుల పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలకు అదనంగా 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులలో వసతి సౌకర్యం ఉన్నచోట 5 నుంచి 8వ తరగతులలో అదనపు సెక్షన్‌లను ప్రారంభించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికీ గురుకుల సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.అంజి, బి. వెంకట్, అరవింద్‌స్వామి, శివ, కౌషిక్‌లు పాల్గొన్నారు.

- అలాగే పెండింగ్ ఫీజు బకాయిలు రూ.6వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎస్ రామకృష్ణరావుకు కృష్ణయ్య వినతి ప్రతం అందజేశారు.

ట్రిపుల్ ఐటీలో సీట్లు

- రాజ్‌భవన్ స్కూల్ విద్యార్థులకు



చాతుర్యరెడ్డి (557 మార్కులు)



దీప్తిరెడ్డి (544 మార్కులు)

బేగంపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు 22 మంది 500లకు పైగా మార్కులు సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రిపుల్ ఐటీకి చాతుర్యరెడ్డి, దీప్తిరెడ్డి అనే విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, వీరిద్దరికి ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చాయి. మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ట్రిపుల్ ఐటీలో చాతుర్యారెడ్డికి సీటు లభించగా, బాసర ట్రిపుల్ ఐటీలో దీప్తిరెడ్డికి సీటు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో

ఇక ఫ్లడ్‌లైట్ల వెలుగులు



ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న ఫ్లడ్‌లైట్లు

బోరబండ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణం వెలుగులతో విరాజిల్లనుంది. గత కొన్నేళ్లుగా వివిధ కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న ఈ ప్రాంగణంలో ప్రస్తుతం ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా రాత్రి వేళల్లోనూ ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించడం సులువవుతుంది. ప్రాంగణం పరిధిలోని ఓపెన్ జిమ్‌తో పాటు ప్రాంగణం చుట్టూ పాతిక స్తంభాలకు ఫ్లడ్‌లైట్లను అమరుస్తున్నారు. ఒక్కో స్తంభానికి 5 చొప్పున మొత్తం 125 ఫ్లడ్‌లైట్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

నాడు భయానకం.. నేడు బహుళ ప్రయోజనకరం

దాదాపు ఆరు దశాబ్దాల క్రితం కొండలమయంగా ఉన్న ఈ ప్రాంతంలో వందలాదిమంది వడ్డెరలు రాయికొట్టి ఉపాధి పొందేవారు. ఏళ్ల తరబడి కొండను పగులగొట్టి గ్రెనేటు, రాయి, కంకర తరలించడంతో ఈ ప్రాంతమంతా లోయలాగా మారింది. ఎత్తయిన కొండల నడుమ లోయలాగా మారిన స్థలాన్ని గతంలో కొంతమంది ఆక్రమించుకున్నారు. నిర్మానుష్యంగా ఉన్న ఈ ప్రదేశానికి రావాలంటేనే జనం జడుసుకునే వారు. ఆక్రమణకు గురికాగా మిగిలిన 9ఎకరాల 12 గుంటల స్థలాన్ని ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు దాదాపు 15 ఏళ్ల క్రితం జీహెచ్ఎంసీకి బదిలీ చేశారు. ఆక్రమణలకు గురికాకుండా ఈ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దాదాపు ఐదెకరాల స్థలాన్ని క్రీడాప్రాంగణంగా అభివృద్ధి చేశారు. ప్రాంగణం కింది వైపున బహుళ ప్రయోజనాల ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టారు. క్రీడా ప్రాంగణంలో ఒకవైపు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి చాలా కాలమవుతున్నా ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఒకప్పుడు అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా ఉన్న ప్రాంతం క్రీడాప్రాంగణంగా తీర్చిదిద్దిన తర్వాత ఇక్కడ ఏటా బతుకమ్మ వేడుకలు, గ్రాండ్ క్రిస్మస్ ఫెస్టివల్ ఈవెంట్స్, రంజాన్, బక్రీద్ పండుగల సమయంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు కొనసాగుతున్నాయి. తరచూ క్రికెట్ టోర్నమెంట్స్, ఇతర క్రీడా పోటీలు జరుగుతున్నాయి. రోజూ విద్యార్థులు, యువకులు ఈ ప్రాంతంలో వాకింగ్ చేయడంతో పాటు ఆటలాడుతున్నారు.

రాత్రివేళల్లో సరైన పోలీసు గస్తీ లేనందున క్రీడాప్రాంగణంలో మద్యం, గంజాయి సేవించేవారు, జూదం ఆడేవారితో ఇబ్బంది పడుతున్నామని పరిసర బస్తీల ప్రజల నుంచి పలుమార్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణంతో పాటు ప్రాంగణం పరిధిలో ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి కృషి చేశారు. ఆయన చొరవ తీసుకొని ఫ్లడ్‌లైట్ల ఏర్పాటుకు రూ.30లక్షలు మంజూరు చేయించారు. ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు పనులకు కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి గతనెల భూమిపూజ చేశారు. లైట్ల ఏర్పాటు పూర్తయిన తర్వాత త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. క్రీడా ప్రాంగణంలో సదుపాయాలు కల్పిస్తున్న కార్పొరేటర్‌ను పలువురు క్రీడాకారులు ఆదివారం అభినందించి ధన్యవాదములు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : మేయర్ విజయలక్ష్మి



మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ సంక్షేమ సమితి ప్రతినిధులు

బంజారాహిల్స్, జూలై 14(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు. బంజారాహిల్స్ రోడ్డు నం.13లోని శ్రీరాంనగర్‌లో కొత్తగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను సోమవారం జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీహాల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

వెంగళరావునగర్‌లో సమస్యలను పరిష్కరించండి

వెంగళరావునగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మేయర్‌ని ఆమె నివాసంలో సమితి ప్రధాన సలహాదారు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, రహమత్‌నగర్ కార్పొరేటర్ సీ.ఎన్ రెడ్డితో కలిసి సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు రెండు సంవత్సరాల క్రితం చేపట్టగా వివిధ కారణాలతో ప్రస్తుతం పనులు నిలిచిపోయాయని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని దానిని తొలగించి, ఆ స్థలాన్ని అసోసియేషన్‌కు కేటాయించాలని కోరారు. ఏ-టైప్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని సమితి ప్రతినిధులు మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి పి.శౌరిరాజు, సంయుక్త కార్యదర్శి డి.దనుంజయరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఏఐ టెక్నాలజీ భారత్ ఉత్సవాలు



పోస్టరును ఆవిష్కరిస్తున్న మహేష్‌కుమార్, రాజన్, రఘు, తదితరులు

పంజాగుట్ట, జూలై 14(ఆంధ్రజ్యోతి): భారతదేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీపై యువతకు అవగాహన కల్పించేందుకు నగరంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహిస్తున్నట్లు సమావేశాల కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 17న గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, 18న గచ్చిబౌలిలోని డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రంలో, 19న మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెంటాగ్రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి.రాజన్, టోగుల్ నౌ సీఈఓ రఘు బొడ్డు, సీఎంఆర్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ వైస్ చైర్మన్ శిరీష ఇంటూరు, వెంచర్ కాపిటలిస్ట్ పురు మాల్వేరి ఏంజెల్స్‌లతో కలిసి ఏఐ భారత్ ఉత్సవ్- 2025 పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతావనికి ఏఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఏఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న సదస్సులో డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండీ డెరిక్ జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషారెడ్డి, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఏఐ భారత్ ఉత్సవ్‌లో ఉచితంగా పాల్గొనవచ్చని, అయితే ముందుగా www.gaai.biz వెబ్ సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

అమ్మవారి ఆలయాల వద్ద ఏర్పాట్లు చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

బోరబండ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్థాయి సంఘం సభ్యుడు ఎం.డి.బాబా ఫసియుద్దీన్ అధికారులకు సూచించారు. ఆషాఢమాస బోనాల పండుగను పురస్కరించుకొని బోరబండ సైట్-1 కాలనీ షహీద్ తుర్రెబాజ్ ఖాన్ కమ్యూనిటీ హాలులో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ వచ్చే ఆదివారం 20న బోరబండలో పెద్దఎత్తున జరగబోయే బోనాల వేడుకలకు పలువురు రాజకీయ, అధికార ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఆలయాల వద్ద పారిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశం అనంతరం అధికారులతో కలిసి బోరబండ బస్టాపు వద్దనున్న అమ్మవారి ఆలయ పరిసరాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఉపకమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటకిషన్‌రావు, ఏఎంఓహెచ్ సాల్మన్, ఇంజనీరింగ్ విభాగం డీఈఈ భానుచందర్, ఏఈఈ భరత్, టీజీసీపీడీసీఎల్ ఏఈలు రాజు, రంజిత్, హార్టికల్చర్ మేనేజర్ విక్రమ్‌చంద్ర, వీధిదీపాల విభాగం డీఈ లక్ష్మీప్రియ, బోరబండ పీఎస్ అడ్మిన్ ఎస్ఐ షేక్ నాగుల్ మీరా, ఎస్ఆర్.నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబు, జలమండలి మేనేజర్ జయప్రకాశ్, ఎంటమాలజీ ఏఈ సావిత్రి, దేవాదాయ శాఖ సూపర్‌వైజర్ సర్వేశ్, ఆలయ కమిటీల ప్రతినిధులు, వివిధ బస్తీల నాయకులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా జయంత్ బాధ్యతల స్వీకరణ



డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జయంత్

ఖైరతాబాద్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్(17) డిప్యూటీ కమిషనర్‌గా ఎస్.జయంత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మలక్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న జయంత్‌ను ఖైరతాబాద్ సర్కిల్‌కు బదిలీ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు వెలువరించడంతో ఆయన ఖైరతాబాద్‌లోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అభివృద్ధి పనులతో పాటు సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, వినియోగదారులకు అందాల్సిన సేవలు సజావుగా అందేలా కృషి చేస్తానని అన్నారు. అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలందేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్‌గా రజనీకాంత్‌రెడ్డి



డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రజనీకాంత్‌రెడ్డి

యూసుఫ్‌గూడా, జూలై 14 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా జి.రజనీకాంత్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్ సర్కిల్ నుంచి బదిలీపై డిప్యూటీ కమిషనర్‌గా యూసుఫ్‌గూడ సర్కిల్‌కి వచ్చారు. వార్డ్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్‌ని అధికారులు శాలువ కప్పి, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసీడీ అధికారి వెంకట్ కిషన్‌రావు, డీఈ, ఏఈలతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

'మున్నూరు కాపు ఆస్తులపై ప్రభుత్వ పెత్తనాన్ని వ్యతిరేకిస్తున్నాం'

పంజాగుట్ట, జూలై 14(ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపు ఆస్తుల మీద ప్రభుత్వ పెత్తనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడదల చేశారు. ఎంతోమంది కులపెద్దలు దాతృత్వంతో, దాన గుణముతో తమ సొంత నిధుల నుంచి కోర్టు వేలములో కొనుగోలుచేసి కాచిగూడలో మున్నూరు కాపు (కాపు) విద్యార్థి వసతి గృహాన్ని నిర్మించామని తెలిపారు. వసతి గృహ నిర్మాణానికి ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వలేదని అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పెత్తనం ఏమిటో తమకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఈ విషయమై ఈ నెల 15న చందానగర్‌లోని సుప్రజా హోటల్‌లో జరిగే సంఘం 33 జిల్లాల అధ్యక్షులు, 119 నియోజకవర్గాల కో-ఆర్డినేటర్ల ఓరియంటేషన్ శిక్షణా శిబిరంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ద్విచక్ర వాహనదారుడిపై ఆటో డ్రైవర్ దాడి

యూసుఫ్‌గూడా, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఆటోతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి, కింద పడ్డ ద్విచక్రవాహనదారుడిపై డ్రైవర్ దాడి చేసిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్‌కు చెందిన ఏ.నరేష్ మియాపూర్‌లో ఉంటున్నాడు. ఆదివారం రాత్రి పంజాగుట్ట నుంచి మియాపూర్ వెళ్తున్న ఆటో అమీర్‌పేట సిగ్నల్ వద్ద వేగంగా వచ్చి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నరేష్‌ని ఢీ కొట్టింది. కిందపడ్డ నరేష్ ఆటో డ్రైవర్ శ్రీకాంత్‌ని మందలించాడు. కోపంతో ఆటో డ్రైవర్ తన స్నేహితులను పిలిచి నరేష్‌పై దాడికి దిగాడు. సోమవారం నరేష్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని యువకుడి దుర్మరణం

బోరబండ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి కియా కారు (టీఎస్09 జీప 9194)లో అతివేగంగా వచ్చి ఎదురుగా యాక్టివాపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎర్రగడ్డకు చెందిన సత్యనారాయణ(36) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో ఒక ఆటోతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. బోరబండ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి తాగుతున్న నలుగురి అరెస్ట్

యూసుఫ్‌గూడా, జూలై 14 (ఆంధ్రజ్యోతి): గంజాయి తాగుతున్న నలుగురు యువకులను మధురనగర్ పోలీసులు అరెస్టు చేశారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరినగర్ కమాన్ సమీపంలో కొంతమంది గంజాయి తాగుతున్నారని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. పెట్రోలింగ్ వాహనంతో పోలీసులు యాదగిరి నగర్‌కి రావడంతో గమనించిన సౌరబ్, రంజాన్, సాహో, ఆమఖేల్ పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని వారి వద్ద ఉన్న ఐదు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లష్కర్ బోనాల జోష్



భక్తుల కోలాటం



భక్తులతో కిటకిటలాడిన మహాకాళి ఆలయం



ఫలహారం బండి ఊరేగింపు..

తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతర సోమవారం వైభవంగా ముగిసింది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని బాజా భజంత్రీలు, కోలాటాల మధ్య ఘనంగా అంబారీపై ఊరేగించారు. పోతరాజుల విన్యాసాలు, ఉగ్రూతలూగించే ఆట పాటలకు యువత నృత్యాల చేస్తూ తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు ఉత్సాహంగా నిర్వహించారు. వీటిని వీక్షించడానికి దారి పొడవునా భక్తులు బారులు దీరారు.

\- సికింద్రాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి)



పోతరాజుల వీరంగం



మహాకాళి బోనాల జాతరలోని దృశ్యం

స్టేషన్ల పునరాభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- దక్షిణమధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ
- పనుల పురోగతిపై డివిజనల్ రైల్వే మేనేజర్లతో సమీక్ష

హైదరాబాద్ సిటీ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా 11 స్టేషన్లలో చేపట్టిన పునరాభివృద్ధి ప్రాజెక్టుల పనులను మరింత వేగంగా చేయాలని జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై సోమవారం అన్ని డివిజన్ల రైల్వే మేనేజర్లతో ఆయన సమీక్షించారు. జీఎం మాట్లాడుతూ పనుల నాణ్యతను తప్పకుండా నిర్ధారించాలని, భద్రతా మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పని ప్రదేశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జోన్‌లోని 119 స్టేషన్లలో రూ.6,744 కోట్లతో పునరాభివృద్ధి పనులు జరుగుతున్నాయని జీఎం పేర్కొన్నారు. వీటిలో బేగంపేట, వరంగల్, కరీంనగర్ స్టేషన్లలో పనులు పూర్తయ్యాయని చెప్పారు. కాగా, వివిధ డివిజన్లలో పునరాభివృద్ధి కోసం గుర్తించిన స్టేషన్లపై ప్రాజెక్ట్ ఖర్చు, పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న తేదీ, ప్రాజెక్టు ప్రస్తుత స్థితి తదితర వివరాలతో అధికారులు జీఎంకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, ప్రధాన విభాగాధిపతులు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.


దక్షిణ మధ్యరైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవతో ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు భరణీ భానుప్రసాద్ తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి రైల్వే జీఎంకు ఎంప్లాయీస్ సంఘ్ నేతల వినతి

సికింద్రాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకులు, రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాత్సవకు ద.మ.రైల్వే ఎంప్లాయీస్ సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రైల్వే జీఎంను కలిసి పలు అంశాలపై వారు చర్చించారు. జోన్ వ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని, రైల్వే కార్యాలయాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జీఎంకు వారు వివరించారు. ఎంప్లాయీస్ సంఘ్ అధ్యక్షుడు జి.ప్రభాకర్ ఆండ్ర్యూస్, సంయుక్త ప్రధాన కార్యదర్శి భరణీభాను ప్రసాద్, సహాయ ప్రధాన కార్యదర్శులు ఎం.రుద్రారెడ్డి, షేక్ రవూఫ్, పి.ఎస్.నారాయణరావు, సత్యవాణిలు పాల్గొన్నారు.

బోనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

బౌద్ధనగర్, జూలై 14(ఆంధ్రజ్యోతి): వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల 20, 21వ తేదీల్లో జరిగే ఆషాఢమాస బోనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ ఆవరణలో అమ్మవారి ఆలయ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో ఉండే ఆలయాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామని, బోనాల జాతరను సవ్యంగా జరిగేలా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని, తొట్టెలు, ఫలహారబండ్ల ఊరేగింపులకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఆలయాల పరిసరా ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారమందించాలన్నారు. ఈ సమావేశంలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి, ఎస్సైలు మల్లికార్జున్, సునీతతో పాటు ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

- పట్టుబడిన ఇంజనీరింగ్ కాలేజీ బస్సు డ్రైవర్

బౌద్ధనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్ మండి చౌరస్తాలో సోమవారం ఉదయం చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్సై ఎల్.రాజు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఉదయం వెళ్లే పలు ఇంజనీరింగ్ కాలేజీ, స్కూల్ బస్సులు, ఇతర వాహనాలను ఆపి డ్రైవర్లకు టెస్ట్‌లు చేశారు. ఈ క్రమంలో నగర శివార్లలో ఉన్న ఓ ఇంజనీరింగ్ కాలేజీ బస్సు డ్రైవర్‌కు తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ బస్సులో ఉన్న విద్యార్థులను మరో బస్సులో కాలేజీ తరలించారు. బస్సును సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, ఆయా కాలేజీ, స్కూల్ యాజమాన్యాలు బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై రాజు తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది యాదవరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఇంజనీరింగ్ కాలేజీ బస్సు డ్రైవర్‌కు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్న ఎస్సై రాజు


డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డిని సత్కారించిన ఆలయ కమిటీ సభ్యులు

కట్టమైసమ్మ పోచమ్మ ఆలయంలో ఆషాఢ బోనాల బందోబస్తుకు ఏర్పాట్లు

బౌద్ధనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ ఆలయాన్ని సోమవారం ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డిలు సందర్శించారు. ముందుగా వారు కట్టమైసమ్మ, పోచమ్మ అమ్మవార్లకు పూజలు చేశారు. వచ్చే ఆది, సోమవారం జరగనున్న బోనాల జాతర బందోబస్తు ఏర్పాట్లపై దేవాదాయశాఖాధికారులు ఆలయకమిటీ సభ్యులతో చర్చించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, వాహనాల మళ్లింపుపై ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులను సంప్రదిస్తామని డీసీపీ తెలిపారు. డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ శశాంక్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను ఆలయకమిటీ సభ్యులు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ, సభ్యులు జంగిలి దేవేందర్ యాదవ్, అమృత్, జగన్‌రెడ్డి, శ్రీనివాస్, నాయకులు జలంధర్‌రెడ్డి ఆకారం రమేష్, వెంకటేశ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి, కుమార్తె అదృశ్యం


కల్యాణి, హర్షిక (ఫైల్)

బౌద్ధనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ తల్లి తన నాలుగు సంవత్సరాల కుమార్తెను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీత తెలిపిన వివరాల ప్రకారం వరంగల్‌కు చెందిన విక్రమ్ తన భార్య కల్యాణి(24), కుమార్తె హర్షిక(4)తో కలిసి వారాసిగూడ అంబర్‌నగర్‌లో నివాసముంటున్నాడు. భార్యాభర్తల మధ్య తగాదాలు చోటుచేసుకోవటంతో మనస్థాపానికి గురైన కల్యాణి కుమార్తె హర్షికను తీసుకుని 13న ఉదయం 8:30కు ఇంటి నుండి వెళ్లి పోయింది. వారికోసం పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. దీంతో ఆదివారం రాత్రి భార్య, కుమార్తె కనిపించటం లేదని భర్త విక్రమ్ వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లష్కర్ బోనాల జోష్


భక్తుల కోలాటం


భక్తులతో కిటకిటలాడిన మహంకాళి ఆలయం

తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతర సోమవారం వైభవంగా ముగిసింది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని బాజా భజంత్రీలు, కోలాటాల మధ్య ఘనంగా అంబారీపై ఊరేగించారు. పోతరాజుల విన్యాసాలు, ఉర్రూతలూగించే ఆట పాటలకు యువత నృత్యాల చేస్తూ తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు ఉత్సాహంగా నిర్వహించారు. వీటిని వీక్షించడానికి దారి పొడవునా భక్తులు బారులు దీరారు.

\- సికింద్రాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి)


ఆలయం వద్ద భక్తుల కోలాహలం


పోతరాజు వీరంగం


మహాకాళి బోనాల జాతరలోని దృశ్యం






ఫలహారం బండ్ల ఊరేగింపు దృశ్యాలు

బోనాల జాతర వైభవంగా జరిగింది

- సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ


కోట నీలిమ

సికింద్రాబాద్, జూలై 14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో వైభవంగా జరిగాయని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ తెలిపారు. ఆదివారం బోనాలు, సోమవారం రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వంలోని అన్ని విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించాయని తెలిపారు. బోనాల విజయవంతానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులను ఆమె అభినందించారు. బోనాల నిర్వహణకు బడ్జెట్ కేటాయించి, ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పాలనాపరమైన అనుమతుల్లో జాప్యం వద్దు : శ్రీగణేష్

- కంటోన్మెంట్ సీఈఓకు శ్రీగణేష్ వినతి

సికింద్రాబాద్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి పాలనపరమైన అనుమతుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌కు స్థానిక శాసనసభ్యుడు ఎస్.శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో మధుకర్ నాయక్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మర్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలంలో ముంపు సమస్య నుంచి రక్షించడానికి నాలా విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. దోబీఘాట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి కంటోన్మెంట్ బోర్డు నుంచి లేఖ రాయడంపై జాప్యం చేయవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేపట్టే అభివృద్ధి పనుల విషయంలో ఎన్‌ఓసీ విధానాన్ని సడలించాలని కోరారు. తిరుమలగిరి చెరువు, బోయినపల్లి రామన్నకుంట చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయడంతోపాటు పాలనపరమైన అనుమతుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. బొల్లారంలోని కంటోన్మెంట్ ఆస్పత్రిలో వెటర్నరీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం వలన ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు వచ్చే రూ. 303.62 కోట్ల నిధులకు కూడా ఎన్‌ఓసీ మంజూరు చేయాలని మధుకర్‌నాయక్‌కు శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు.


కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్‌తో చర్చిస్తున్న శాసనసభ్యుడు శ్రీగణేష్

కాంగ్రెస్‌లో చేరికలు

తిరుమలగిరి జూలై 14 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 8 బొల్లారంకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు నవీన్ సోమవారం తన అనుచరులతో పాటు ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనాదక్షతకు ఆకర్షితులై చేరికలు జరుగుతున్నాయని కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాలని అనంతరం ఎవరైనా అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని, కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతుందని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలపడడానికి కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న వారు కూడా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఇప్పటివరకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి మెలసి పనిచేయాలని సూచించారు. బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాష్ ల సూచనలతో కాంగ్రెస్ పార్టీ లో చేరామని నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రేమ్, హెచ్‌ఎన్ శ్రీనివాస్, పాండు చారి, శంకర్ సింగ్, శ్రీనివాస్, ప్రవీణ్ కిరణ్, వెంకట్, క్రిష్ణా యాదవ్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన నవీన్

గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచండి: ఆర్.కృష్ణయ్య

కార్వాన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): బీసీ గురుకుల పాఠశాలల సంఖ్యను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ సంక్షేమ భవన్ ముందు పలువురు గురుకుల పాఠశాలల విద్యార్థులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలలకు అదనంగా 119 బీసీ గురుకులాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత గురుకులలో వసతి సౌకర్యం ఉన్నచోట 5 నుంచి 8వ తరగతులలో అదనపు సెక్షన్‌లను ప్రారంభించాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికీ గురుకుల సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.అంజి, బి. వెంకట్, అరవింద్‌స్వామి, శివ, కౌశిక్‌లు పాల్గొన్నారు. అలాగే పెండింగ్ ఫీజు బకాయిలు రూ.6వేల కోట్లు విడుదల చేయాలని కోరుతూ సీఎస్ రామకృష్ణరావుకు కృష్ణయ్య వినతి ప్రతం అందజేశారు.


విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

17 నుంచి ఏఐ టెక్నాలజీ భారత్ ఉత్సవాలు

పంజాగుట్ట, జూలై 14(ఆంధ్రజ్యోతి): భారతదేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీపై యువతకు అవగాహన కల్పించేందుకు నగరంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహిస్తున్నట్లు సమావేశాల కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 17న గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, 18న గచ్చిబౌలిలోని డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రంలో, 19న మేడ్చల్ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ భారత్ ఉత్సవ్- 2025 నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెంటాగ్రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి.రాజన్, టోగుల్ నౌ సీఈఓ రఘు బొడ్డు, సీఎంఆర్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, ఐ స్టాండ్ ఫర్ వారియర్స్ వైస్ చైర్మన్ శిరీష ఇంటూరు, వెంచర్ కాపిటలిస్ట్ పురుషోత్తమ్ ఏంజెల్స్‌లతో కలిసి ఏఐ భారత్ ఉత్సవ్- 2025 పోస్టరును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక భారతావనికి ఏఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్‌లో ఏఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరుగనున్న సదస్సులో డీఆర్‌డీఓ పూర్వ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ఫ్యూచురా ఎండీ డెరిక్ జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషా రెడ్డి, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఏఐ భారత్ ఉత్సవ్‌లో ఉచితంగా పాల్గొనవచ్చని, అయితే ముందుగా www.gaai.biz వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.


ఏఐ భారత్ ఉత్సవ్-2025 పోస్టరును ఆవిష్కరిస్తున్న కమిటీ చైర్మన్ డాక్టర్ సివి మహేష్ కుమార్,డాక్టర్ ఇ.జి.రాజన్,రఘు,తదితరులు

ట్రిపుల్ ఐటీలో ఇద్దరు రాజ్‌భవన్ స్కూల్ విద్యార్థులకు సీట్లు


చాతుర్యరెడ్డి (557 మార్కులు)


దీప్తిరెడ్డి (544 మార్కులు)

బేగంపేట, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు 22 మంది 500లకు పైగా మార్కులు సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రిపుల్ ఐటీకి చాతుర్యరెడ్డి, దీప్తిరెడ్డి అనే విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, వీరిద్దరికి ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చాయి. మహబూబ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ట్రిపుల్ ఐటీలో చాతుర్యారెడ్డికి సీటు లభించగా, బాసర ట్రిపుల్ ఐటీలో దీప్తిరెడ్డికి సీటు వచ్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

రిజర్వేషన్ల అమలుకు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

తార్నాక, జూలై 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలులో చిత్తశుద్ధితో కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదించేవిధంగా చర్యలు చేపట్టాలని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోమనబోయిన సింహాద్రి అన్నారు. ఈ మేరకు సోమవారం తార్నాకలోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లను అమలుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరువల్ల మధ్యలో బీసీలు బలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌తో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం ఇవ్వడం అంత సులభమైన పని కాదన్నారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్‌పాస్ చేస్తూ రాష్ట్రపతికి పంపినప్పటికీ కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకపోవడం వల్ల ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సమాజ్‌వాది పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ నిమ్మతోట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ కోకటి తదితరులు పాల్గొన్నారు.


నిమ్స్‌లో అరుదైన సర్జరీ చేయించుకున్న యువకుడితో ఆస్పత్రి వైద్యులు

నిమ్స్‌లో యువకుడికి అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఊపిరితిత్తుల ధమనిలో రక్తం గడ్డకట్టి అధిక రక్తపోటుకు దారితీసిన ఓ యువకుడికి నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యులు అరుదైన సర్జరీ నిర్వహించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి రక్షించారు. సిద్దిపేట జిల్లా కోహెడ్ మండలంలోని కాచాపూర్ గ్రామనికి చెందిన రాచకొండ శివప్రసాద్‌రావు 30 దీర్ఘకాలిక థ్రోంబోఎంబాలిక్ పల్మనరీ హైపర్‌టెన్షన్ (సీటీఈపీహెచ్), తీవ్రమైన ట్రైక్రస్పిడ్ రెగర్జిటేషన్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నెల 2న అతనికి నిమ్స్‌లో సంక్లిష్ట పల్మనరీ ఎండార్టెరెక్టమీ, ట్రైక్రస్పిడ్ వాల్వ్ మరమ్మతును కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ అమరేష్ నేతృత్వంలో అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సూర్య సత్య గోపాల్ విజయవంతంగా చేశారు. రోగి పూర్తిగా కొలుకున్నాడని, మంగళవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వివరించారు. ఆరు లక్షల రూపాయలకు పైగా ఖర్చయ్యే ఈ శస్త్ర చికిత్సలను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా నిర్వహించామని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు.

మర్యాద పూర్వక కలయిక



జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఉప కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంజనేయులును సోమవారం కార్యాలయంలో సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఆదివారం చిలకలగూడ కట్టమైసమ్మ పోచమ్మ ఆలయంలో జరిగే బోనాల జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. - బౌద్ధనగర్, జూలై 14 ఆంధ్రజ్యోతి